మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 18.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 +16/12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 114 ॥ వెల (Price) రూ.6.50

చవితి

బుధవారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 5-53. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ ఋతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 1-13. నక్షత్రం: అనురాధ రాత్రి 9-01 వరకు. వర్జ్యం: రాత్రి 2-38 నుంచి తెల్లవారుజామున 4-14 వరకు. రాహుకాలం: పగలు 12-01 నుంచి పగలు 1-28 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-37 నుంచి పగలు 12-24 వరకు. అమృతకాలం: ఉదయం 10-23 నుంచి పగలు 12-01 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


**స్వలింగ వివాహాలకు చట్టబద్ధత ఇవ్వలేం**

ఆ పని పార్లమెంటుదే.. న్యాయస్థానాలది కాదు మేం జోక్యం చేసుకోలేం సుప్రీంకోర్టు తీర్పు

> 12





**గాజా దవాఖానపై దాడి 500 మంది మృతి**

బాంబులతో విరుచుకుపడిన ఇజ్రాయెల్ సేనలు దక్షిణ గాజాపైనా దాడులు 50మంది పౌరుల మృతి

> 9






# నా బిడ్డ మరణానికి శివరామే కారణం

- మానసికంగా వేధించటంతోనే బలవన్మరణం
- మీ రాజకీయాలకు మమ్మల్ని బలిచేయొద్దు
- ప్రతిపక్షాలపై ప్రవళిక తల్లి విజయ ఆగ్రహం
- టార్చర్‌తో మా అక్క డిప్రెషన్‌లోకి వెళ్లింది
- నిందితుడిని శిక్షించాలి: ప్రవళిక సోదరుడు



విజయ (ప్రవళిక తల్లి)

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): శివరామ్ వల్లే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని ప్రవళిక తల్లి విజయ అన్నారు. నిందితుడిని పట్టుకొని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. మంగళవారం ఓ వీడియోలో ఆమె మాట్లాడుతూ.. 'రెండు సంవత్సరాల నుంచి నా బిడ్డను హైదరాబాద్‌లో చదివించుకుంటున్నా. నా కొడుకు కూడా అక్కడే చదువుకుంటున్నాడు. ఎండల కాయకష్టం చేసి పిల్లలను చదివిస్తున్నాం. మా పిల్లలకు ఆ కష్టం రావొద్దని హైదరాబాద్‌కు పంపి చదివిస్తున్నాం. కానీ, శివరామ్ అనేటోడు నా బిడ్డను వేధించిండు. అతడి టార్చర్ భరించలేక, మాకు చెప్పుకోలేక ఆత్మహత్యకు పాల్పడింది. నా బిడ్డ ఆత్మహత్యకు కారణమైనవాడిని శిక్షించాలి. పార్టీలకు ఏమన్నా గొడవలు ఉంటే మీరు మీరే చూసుకోండి. మా కుటుంబాన్ని అందులోకి లాగకండి. మీ రాజకీయాలకు మమ్మల్ని బలి చేయకండి. నా బిడ్డ చావుకు కారణమైన వాడిని మాత్రం బయటకు రానీయకండి. శిక్ష వేయండి' అని వేడుకున్నారు. ప్రవళిక సోదరుడు కుమార్ మాట్లాడుతూ 'అక్క హాస్టల్‌కు, > 12వ పేజీలో






## కాంట్రాక్టు లెక్చరర్లకు ఊరట

క్రమబద్ధీకరణపై స్టేకు హైకోర్టు నిరాకరణ

> 7





